## బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి ముగ్గురు పోటీ

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి):కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవి కోసం ముగ్గురు పోటీ పడుతున్నారు. మాజీ అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డితో పాటు సీనియర్ అడ్వకేట్ కృష్ణవేణి రేస్‌లో ఉన్నారు. ఈనెల 27న జరగనున్న ఎన్నికల కోసం 35 మంది నామినేషన్లు వేశారు. ఈనెల 21న స్ర్కూట్నీ తర్వాత నామినేషన్లకు ఉపసంహ రణ ఉంటుందని ఎన్నికల అధికారులు తెలిపారు. కాగా, మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌పై ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశాన్ని ఎటువంటి తీర్మానం చేయకుండానే ముగించారు. దీంతో మహిళ అడ్వకేట్లకు అసోసియేషన్‌లో ఏ మేరకు ప్రాతినిధ్యం ఉంటుందో తెలియాలంటే మరో రెండు రోజులు ఆగాల్సిందే. మొత్తం 720 మంది ఓటర్లు ఉండగా, వారి మద్దతు పొందేందుకు పోటీలో ఉన్న అభ్యర్థులు నానా తంటాలు పడుతున్నారు.

## తప్పిపోయిన చిన్నారులు .. తల్లిదండ్రులకు అప్పగింత

హైదర్‌నగర్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : ఆడుకుంటూ తప్పిపోయిన చిన్నారులను కేపీహెచ్‌బీ పోలీసులు వెతికి పట్టుకుని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సర్దార్ పటేల్‌నగర్ లో ఉండే ఇధిక(5), అద్వైత్(5) తమ ఇంటి వద్ద ఆడుకుంటూ తప్పిపోయారు. తల్లిదండ్రులు సమీపంలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి వెంటనే ప్రత్యే పోలీసు బృందాలతో కాలనీ మొత్తం గాలించి అర గంటలో పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. తమ పిల్లలను క్షేమంగా తమ చెంతకు చేర్చిన కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్, సిబ్బందికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.


చిన్నారులను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## ఎస్సీలను ముందుపెట్టి పబ్బం గడుపుకోవడం మానుకోవాలి

● ఎమ్మెల్యే కృష్ణారావుకు కాంగ్రెస్ నేతల హితవు

బాలానగర్, మార్చి 20(ఆంధ్రజ్యోతి):దళిత సోదరులను పావులుగా వాడుకుని, వారిచే విమర్శలు చేయించే కుళ్లు రాజకీయాలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మానుకోవాలని కాంగ్రెస్ నేతలు హితవు పలికారు. . కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్, ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు యుగంధర్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు. గురువారం బాలానగర్ పార్టీ కార్యాలయంలో ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు నియోజకవర్గ ప్రజలకు లక్ష డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, 100 పడకల ఆసుపత్రి కట్టి ఇస్తానని, 90 శాతం అభివృద్ధి చేశానని చెప్పిన ఎమ్మెల్యే 15 ఏళ్ల నుంచి ఫతేనగర్‌కు ఆర్టీసీ బస్సు సౌకర్యంలో ఎందుకు కల్పించ లేకపోయాడో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. బండి రమేష్ స్థానికుడు కాదని చెప్పడం అవివేకమని, ఎన్నికల సమయంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి ఇన్‌చార్జిగా వచ్చి కృష్ణారావును గెలిపించింది బండి రమేష్ అని గుర్తు చేశారు. ఎమ్మెల్యే అక్రమాలను,అరాచకాలను ప్రజల ముందు పెట్టి తీరుతామని హెచ్చరించారు.

### రమేష్‌ను విమర్శించే స్థాయి ఎమ్మెల్యేకు లేదు..

కౌన్సిలర్‌గా స్థాయినుంచి గెలిచిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆ రోజు స్థాయి, ఇప్పుడు ఉన్న స్థాయి ఏంటో ప్రజలకు, ఇన్‌కం ట్యాక్స్, ఈడీ అధికారులకు తెలుసని మాజీ కౌన్సిలర్, సీనియర్ నాయకుడు లక్ష్మయ్య అన్నారు. కాముని చెరువులో హరిజనుల స్థలాన్ని కబ్జా చేసి బంగారు కడ్డీలు తీసుకున్న కృష్ణారావుకు బండి రమేష్‌ను విమర్శించే స్థాయి కాదన్నారు. యువజన నాయకుడు చిటగోరు కృష్ణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ మధుమోహన్, మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య, బండి సుధ పాల్గొన్నారు.

## గర్భాశయ క్యాన్సర్‌పై మహిళలకు అవగాహన

హైదరాబాద్ సిటీ,మార్చి 20 (ఆంధ్రజ్యోతి): లండన్‌లో ప్రవాస భారతీయులు స్థాపించిన బెర్క్‌షైర్ భారత్ కమ్యూనిటీ (బీబీసీ) చారిటబుల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిళల గర్భాశయ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం లండన్‌లోని స్లవ్‌లో నిర్వహించారు. ఆడవారిలో వచ్చే సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించామని ఆర్గనైజేషన్ కార్యనిర్వాహక సభ్యురాలు అనిత అవుల తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ ఇప్పటికీ ప్రపంచ ఆరోగ్య సమస్యగా ఉంది. కానీ టీకాలు వేయడం, స్ర్కీనింగ్, ముందస్తు చికిత్సతో క్యాన్సర్‌ను చాలావరకు నివారించవచ్చన్నారు. ప్రభుత్వాలు, ఆరోగ్య సంరక్షణ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు క్యాన్సర్ నివారణకు కలిసి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు లీలా అంజిరెడ్డి, సుచిత్ర నోములతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## 24 నుంచి టీడీసీఏ అండర్-17 క్రికెట్ టోర్నీ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఈనెల 24వ తేదీ నుంచి తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీడీసీఏ) అండర్-17 వన్డే టోర్నమెంట్‌ను నిర్వహిస్తోంది. అమెరికా యూత్ క్రికెట్ జట్టుతో టీడీసీఏ రూరల్ వారియర్స్ రైజర్స్, పాంథర్స్ టీమ్‌లు తలపడనున్నాయి. టోర్నమెంట్‌లో పాల్గొంటున్న జట్ల జెర్సీలను తెలంగాణ డీజీపీ జితేందర్ తన కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. గ్రామీణ తెలంగాణ క్రికెటర్ల అభ్యున్నతి కోసం టీడీసీఏ చేస్తున్న కృషిని జితేందర్ అభినందించారు. కార్యక్రమంలో టీడీసీఏ అధ్యక్షుడు అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, అమెరికా యూత్ క్రికెట్ అకాడమీ అధ్యక్షుడు అరుణ్, ఎస్‌జీఎఫ్ చైర్మన్, రామిరెడ్డి, టీడీసీఏ సభ్యులు ఉస్మాన్ అలీ, సయ్యద్ నవాజ్ షా, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న జనసేన పార్టీ నాయకులు

## 'జనసేన'ను ఆహ్వానించాలి

● పార్టీ కోఆర్డినేటర్ కొల్లా శంకర్

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి నియోజకవర్గంలో గుర్తింపు పొందిన రాజకీయ నాయకులతో బుధవారం నిర్వహించిన సమావేశానికి జనసేన పార్టీకి ఆహ్వానం లేకపోవడంతో ఆ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఈఆర్‌ఓతో మాట్లాడేందుకు గురువారం కార్యాలయానికి రాగా ఆయన అందుబాటులో లేకపోవడంతో జోనల్ ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ కోఆర్డినేటర్ కొల్లా శంకర్ మాట్లాడుతూ, తమ పార్టీకి ఎన్నికల సంఘం గ్లాస్ గుర్తు కేటాయించి, అధికారికంగా జీఓ జారీ చేసినా అధికారులు మాత్రం మమ్మల్ని పరిగణలోకి తీసుకోకపోవడం బాధాకరమన్నారు. మరోసారి ఇలా జరిగితే కార్యకర్తలతో కలిసి ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. భోగాది వెంకటేశ్వరరావు, వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, పులగం సుబ్బు తదితరులు ఉన్నారు.

# నేటి నుంచి పది పరీక్షలు

● కూకట్‌పల్లి నియోజకవర్గంలో 49 కేంద్రాల ఏర్పాటు

● పరీక్షలు రాయనున్న 10,505 మంది విద్యార్థులు

● పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ

కూకట్‌పల్లి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షలు నేటి (శుక్రవారం) నుంచి ప్రారంభమవుతాయి. ఏప్రిల్ 2వ తేదీ వరకు జరిగే ఈ పరీక్షలు సజావుగా సాగేందుకు విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో మొత్తం 49 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. కూకట్‌పల్లి మండల పరిధిలో 38 కేంద్రాలలో 8,165 మంది, బాలానగర్ మండల పరిధిలో 11 కేంద్రాలలో 2,340 మంది... మొత్తం 10,505 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు పరీక్షలు జరుగుతాయి. విద్యార్థుల కోసం పరీక్ష కేంద్రాల్లో అన్ని రకాల వసతులు కల్పించామని అధికారులు తెలిపారు.



కూకట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల

**పరీక్షల తేదీల వివరాలు**

| | | |
|---|---|---|
| 21-03-2025న | ఫస్ట్ లాంగ్వేజ్ | (తెలుగు లేదా హిందీ) |
| 22-03-2025న | సెకండ్ లాంగ్వేజ్ | (తెలుగు లేదా హిందీ) |
| 24-03-2025న | థర్డ్ లాంగ్వేజ్ | (ఇంగ్లీష్) |
| 26-03-2025న | మ్యాథమ్యాటిక్స్ | (గణితం ) |
| 28-03-2025న | సైన్స్ | (సామాన్యశాస్త్రము) |
| 29-03-2025న | బయలాజీ | (జీవశాస్త్రం ) |
| 02-04-2025న | సోషల్ | (సాంఘీకశాస్త్రం) |

### ప్యాడ్‌ల పంపిణీ

పదోతరగతి పరీక్షలు ప్రారంభం కానుండటంతో కూకట్‌పల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సలీం జనతానగర్ లోని ఉన్న పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆమేర్, యూత్ అధ్యక్షుడు సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ప్యాడ్‌లను అందజేస్తున్న సలీం, ఆమేర్

## మహిళలు స్వయం శక్తితో ఎదగాలి

కూకట్‌పల్లి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): మహిళలు స్వయంశక్తితో ఎదగాలని పాపిరెడ్డినగర్ కాలనీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, కంటెస్టెడ్ అభ్యర్థి శ్రీధర్‌రెడ్డిలు అన్నారు. పాపిరెడ్డినగర్ వీరాంజనేయస్వామి ఆలయ సమీపంలో మహిళాసమాఖ్య ఆధ్వర్యంలో గురువారం మహిళా దినోత్సవం నిర్వహించారు. ప్రాజెక్ట్ అధికారి ఇంద్రసేనా, సీఓ సుజాత, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శోభారాణితో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళల కోసం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో టీఎల్‌ఎఫ్ అధ్యక్షులు మంజుల, పద్మావతి, కాలనీ సెక్రటరీ వెంకటలక్ష్మి, సౌజన్య, ఆర్‌పీలు రాణి, కవిత శ్వేత తదితరులు పాల్గొన్నారు.


పాపిరెడ్డినగర్‌లో మహిళా దినోత్సవంలో పాల్గొన్న మహిళలు, కాలనీవాసులు

### ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : లక్ష్య సాధన కోసం ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుర్గా రాణి అన్నారు. కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లోని నాయీబ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాల్లో గురువారం జరిగిన మహిళా దినోత్సవంలో ఆమె అతిథిగా పాల్గొన్నారు. నాయీ బ్రాహ్మణ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. కలిసి కట్టుగా ఉంటూ వివిధ రంగాల్లో రాణిస్తున్న వారిని కలిసి స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలన్నారు. వంటింటికే పరిమితం కా కుండా ఆసక్తి గల రంగాల్లో రాణించేందుకు తగిన ప్రణాళికతో కృషి చేయాలన్నారు. అనంతరం నాయీబాహ్మణ మహిళలను సత్కరించించారు.


కార్యక్రమంలో మహిళలను సత్కరిస్తున్న దృశ్యం

## గంజాయి విక్రయాలపై ఎక్సైజ్ సిబ్బంది దాడులు

● వేర్వేరు ప్రాంతాల్లో గంజాయి, బెల్లం స్వాధీనం

హైదరాబాద్ సిటీ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): నగరంలో పలు ప్రాంతాల్లో వరుస దాడులు నిర్వహించిన ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది 21 కిలోల గంజాయి, నాటుసారా తయారీకి వినియోగించే బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా 5 కేసులు నమోదు చేసి 9మందిని అరెస్ట్ చేశారు.

● జార్ఖండ్‌కు చెందిన ఇస్రీల్ అన్సారీ ఒడిశా నుంచి 11.6 కిలోల గంజాయిని కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో నగరానికి తరలించాడు. నగరంలో గంజాయిని డెలివరీ చేసేందుకు శేరిలింగంపల్లి రైల్వేస్టేషన్ వద్ద ఎదురుచూస్తున్న ఇతడిని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

● కంచన్‌బాగ్ ప్రాంతంలో గంజాయి విక్రయాలు చేస్తున్న మహ్మద్ అబ్దుల్ ఖాదర్, జమీర్‌ఖాన్, షాహేద్, యాసిన్, ఫాజిల్‌లను ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 2.2 కిలోల గంజాయి, నాలుగు మొబైల్ ఫోన్లు, బైకును స్వాధీనం చేసుకున్నారు.

● మధ్యప్రదేశ్ నుంచి బస్సులో గంజాయి తీసుకువచ్చి ఎంజీబీఎస్ బస్టాండ్ వద్ద డెలివరీ చేయడానికి సిద్ధంగా ఉన్న వివేక్ దాహెరియాను ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి నుంచి 5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

● బాలానగర్ ప్రాంతంలో గంజాయి విక్రయాలు చేస్తున్న మహారాష్ట్రకు చెందిన మణికంఠను అరెస్ట్ చేసిన ఎక్సైజ్ పోలీసులు అతని నుంచి 2.20 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

● ఆటోలో నగరం నుంచి నల్లబెల్లాన్ని తరలిస్తున్నట్టుగా సమాచారం అందుకున్న ఎక్సైజ్ సిబ్బంది పెద్ద అంబర్‌పేట వద్ద తనిఖీ చేసి పట్టుకున్నారు. ఆటోతోపాటు 360 కిలోల నల్లబెల్లం, 50 కిలోల పటికను స్వాధీనం చేసుకుని విజయ్‌ను అరెస్ట్ చేశారు.

## విద్యార్థుల ఆనందానికి అవధుల్లేవ్

● ముగిసిన ఇంటర్ పరీక్షలు..
సొంతూళ్లకు బయలుదేరిన విద్యార్థులు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): అలుపు లేకుండా పుస్తకాలతో కుస్తీపట్టిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు గురువారం పరీక్షలు ముగియడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. పరీక్ష కేంద్రాల నుంచే కేరింతలు కొడుతూ బయటకు వచ్చారు. విక్టరీ సింబల్ చూపిస్తూ స్నేహితులను ఆలింగనం చేసుకున్నారు. కొందరు విద్యార్థులు దావత్ చేసుకొనేందుకు దోస్తులతో చర్చలు జరపగా, మరికొందరు సొంతూర్లలో ఉన్న తల్లిదండ్రులకు ఫోన్లు చేసి ఆనందాన్ని పంచుకున్నారు. పరీక్షలు ముగియడతో కొందరు విద్యార్థులు కళాశాలల హాస్టళ్లు, ప్రైవేటు వసతి గృహాలు, అద్దె గదులను ఖాళీ చేసి సొంతూళ్లకు బయలుదేరారు. దీంతో బస్, రైల్వే స్టేషన్ల వద్ద రద్దీ నెలకొంది. విజయ కేతనం సిబల్ చూపిస్తూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఇంటర్ రెండేళ్ల జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.










రోడ్డుకు రెండు వైపులా వాహనాలు పార్కింగ్‌తో నిలిచిపోయిన ఓ స్కూల్ బస్సు

## అక్రమ పార్కింగ్‌లతో 9వ ఫేజ్‌లో ట్రా'ఫికర్'

● ప్రైవేట్ హాస్టళ్ల నిర్వాహకులకు జీహెచ్‌ఎంసీ నోటీసులు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : కేపీహెచ్‌బీ తొమ్మిదో ఫేజ్‌లో మెయిన్ రోడ్డుతో పాటు వీధుల్లో కూడా రెండు వైపులా పార్కింగ్ చేయడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. 50 అడుగుల రోడ్డులో ఉన్న హాస్టళ్లలో ఉంటున్న ఉద్యోగులు, విద్యార్థులు రోడ్లపైనే తమ వాహనాలను పార్కింగ్ చేయడంతో స్కూల్, కాలేజ్ బస్సులు, ఆయా మార్గంలో అంబులెన్స్ కూడా రాకపోకలు సాగించడం కష్టంగా మారింది. కాలనీ అసోసియేషన్ సభ్యుల ఫిర్యాదు మేరకు మూసాపేట సర్కిల్ ఏఎంఓహెచ్ డా. కార్తీక్ తన సిబ్బందితో కలిసి ప్రైవేట్ హాస్టల్స్ నిర్వాహకులకు నోటీసులు ఇచ్చారు. రోడ్లపై పార్కింగ్ చేస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తీసుకుంటామని, తక్షణమే రోడ్లపై నిలిపిన వాహనాలను తొలగించాలని సూచించారు. కాలనీ ప్రధాన రోడ్డులో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు కూడా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నో పార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.


హాస్టల్ నిర్వాహకుడికి నోటీసులిస్తున్న ఏఎంఓహెచ్ డా. కార్తీక్

## కారు డ్రైవర్ నిర్లక్ష్యానికి చిన్నారి బలి

● బయటకు వచ్చిన ప్రమాదం వీడియో

● ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): డ్రైవర్ల నిర్లక్ష్యం రెండున్నర సంవత్సరాల చిన్నారిని బలిగొంది. గ్రేటెడ్ కమ్యూనిటీలోని ఇంటర్నల్ రోడ్డుపై ఆడుకుంటున్న చిన్నారిపై కారు ఎక్కడంతో తీవ్రంగా గాయపడ్డ చిన్నారిని ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ అదే రోజు మృతి చెందింది. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు రోజుల క్రితం జరిగిన ఈ విషాద ఘటన టెక్నాలజీ పుణ్యమా అని గురువారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ గేటెడ్ కమ్యూనిటీలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు శ్రీరామ్, అలేఖ్య నివాసం ఉంటున్నారు. వీరికి అద్‌రితి (30 నెలలు) సంతానం. గ్రేటెడ్ కమ్యూనిటీల్లోని ఇంటర్నల్ రోడ్లపై పిల్లలు సైకిల్ తొక్కడంతో పాటు ఇతర ఆటలు ఆడుకోవడం సర్వ సాధారణం. ఈనెల 16న సాయంత్రం 6.30 గంటల సమయంలో వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ గేటెడ్ కమ్యూనిటీలోని ఇంటర్నల్ రోడ్డులో చిన్నారి అద్‌రితి ఆడుకుంటోంది. అక్కడే నివాసం ఉంటున్న వెంకటేశ్వరరావు అనే వ్యక్తి కారును నిర్లక్ష్యంగా నడిపి ఆడుకుంటున్న చిన్నారిపై ఎక్కించాడు. తీవ్రంగా గాయపడ్డ అద్‌రితిని స్థానికులు అదే కారులో కూకట్‌పల్లి మెయిన్ రోడ్డులోని అంకూర్ ఆసుపత్రికి తరలించారు. వేరే ఆసుపత్రికి తీసుకెళ్లమని అక్కడి వైద్యులు చెప్పడంతో కొండాపూర్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ అదో రోజు అర్ధరాత్రి తర్వాత చిన్నారి మృతి చెందింది. ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే, పాప చనిపోయిన విషయం మాత్రం ఎందుకో బయటకు పొక్కనీయ లేదు. అయితే, గ్రేటెడ్ కమ్యూనిటీలోని సీసీ కెమెరాల్లో చిన్నారిపై కారు ఎక్కిన దృశ్యాలు రికార్డు అయ్యాయి. ఆ వీడియో గురువారం బయటకు రావడంతో విషయం బయటకు వచ్చింది. ఆ వీడియోను చూపి చిన్నారి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరు కాగా, స్థానికులను తీవ్రంగా కలిచివేసింది. కాగా, ప్రమాదానికి కారణమైన వ్యక్తిని జైలుకు పంపకుండా ఉండేందుకు పోలీసులు, రాజకీయ నాయకులు ప్రమాద విషయాన్ని బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.


అద్‌రితి (ఫైల్)

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన కూకట్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యర్రం సత్యనాయణ (46) జీడిమెట్ల ఐడీఏ డీపీ కాలనీలో నివాసం ఉంటూ బాలానగర్‌లోని బయో కెమికల్ కంపెనీలో సహాయకుడిగా పని చేస్తున్నాడు. సత్యనారాయణ గురువారం బాలానగర్ నుంచి బైక్‌పై కూకట్‌పల్లి వైపు వెళ్తుండగా, వై జంక్షన్ వద్ద కూకట్‌పల్లి నుంచి అమీర్‌పేట వైపు వెళ్తున్న డీసీఎం వ్యాన్ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ప్రమాదంలో సత్యనారాయణకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. డీసీఎం వ్యాన్‌ను వదిలేసి డ్రైవర్ ఘటనా స్థలం నుంచి పారిపోయాడు. కాగా, మృతుడికి వివాహమైందని, తల్లితో పాటు ఉంటున్నాడని తెలిసింది. కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నారు.


సత్యనారాయణ (ఫైల్)



ప్రమాదం జరిగిన గోడౌన్ నుంచి వస్తున్న పొగ, మంటలు

### కర్టెన్‌షాప్ గోడౌన్‌లో అగ్నిప్రమాదం

హైదర్‌నగర్,మార్చి 20 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ భాగ్యనగర్ కాలనీలో ఓ కర్టెన్ షాప్ గోడౌన్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా గురువారం స్వల్ప అగ్నిప్రమాదం జరిగింది. కేపీహెచ్‌బీ మెట్రోస్టేషన్‌కు సమీపంలో ఎస్‌వీబీ హ్యాండ్ లూమ్స్ ఫ్యాబ్రిక్స్ షాప్‌కు చెందిన గోడౌన్‌లో ఈ ప్రమాదం సంభవించింది. దుకాణ సిబ్బంది వెంటనే అగ్నిప్రమాద నియంత్రణ సిలిండర్లతో మంటలను ఆర్పివేశారు. సిబ్బంది సకాంలో స్పందించడంతో పెనుప్రమాదం తప్పింది.

# కొత్త పింఛన్‌ల కోసం నిరీక్షణ

● ఆఫీసుల చుట్టూ నాలుగేండ్లుగా తిరుగుతున్న దరఖాస్తుదారులు

● అయినా కనికరించని అధికారులు

**కుత్బుల్లాపూర్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి):** అయ్యా... బాంఛన్ మా పింఛన్ ఎప్పుడిస్తారు..? ఎన్నో సార్లు పింఛన్ కోసం తిరిగి తిరిగి అలిసిపోతున్నాం. అనే మాటలు కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం ముందు రోజూ వినపడుతున్నాయి. ఇదేంది మరీ అధికారులు ప్రజలతో ఇలా దండం పెట్టించుకుంటున్నారా..? అంటే అవుననే సమాధానాలు కూడా లేకపోలేదు. రాష్ట్ర ప్రభుత్వం వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కల్లు గీత కార్మికులు, బీడీకార్మికులు తదితరుల కోసం పింఛన్ విధానాన్ని అమలు చేస్తున్న విషయం మనందరికీ తెలిసిందే. అయితే కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో రంగారెడ్డినగర్, సుభాష్‌నగర్, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల డివిజన్‌లు ఉన్నాయి. ఆయా డివిజన్‌లలోని అర్హులకు ఇప్పటికే పింఛన్‌లు ఇస్తుండగా... మరికొంత మంది కొత్త పింఛన్‌ల కోసం దరఖాస్తు చేసుకుంటున్నా ఇవ్వడం లేదు. ఇలా రోజూ పదుల సంఖ్యలో బాధితులు కార్యాలయానికి రావడం, పింఛన్ వచ్చిందా..? సారూ అని అడగడం రొటీన్‌గా మారింది. నాలుగు సంవత్సరాలుగా కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి పింఛన్‌లు మంజూరు చేయకుండా అధికారులు తిప్పించుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే అధికారులను అడిగితే ప్రభుత్వమే పింఛన్‌ల సైట్‌ను అందుబాటులో లేకుండా చేసిందని పలువురు తెలుపుతున్నారు.



కుత్బుల్లాపూర్ సర్కిల్ సిటిజన్ సర్వీస్ సెంటర్‌లో పింఛన్ వచ్చిందా... అని అడుగుతున్న ఓ వృద్ధుడు

### ఇప్పటి వరకున్న పింఛన్ల వివరాలు...

కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలో 614 మంది వృద్ధాప్య, 1,273 వితంతువులు, వికలంగులు 634, ఒక కల్లు గీతకార్మికుడు, 2 చేనేత కార్మికులు, 137 ఒంటరి మహిళలు, 5 మంది బీడీ కార్మికులు మొత్తం 2,666 మంది పింఛన్లు తీసుకుంటున్నారు. జీడిమెట్ల డివిజన్‌లో 1205 వృద్ధాప్య పింఛన్‌లు, 940 వితంతువులు, 324 వికలాంగులు, ఒకరు చేనేత కార్మికులు, 81 ఒంటరి మహిళలు, ఒకరు బీడీ కార్మికులు మొత్తం 2,552 మంది పింఛన్‌లు తీసుకుంటున్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలో 3,566 వృద్ధాప్య, 1,081 వితంతువులు, 381 వికలాంగులు, ఒకరు చేనేత కార్మికులు, 191 మంది ఒంటరి మహిళలు, రెండు బీడీ కార్మికులు మొత్తం 5,222 లబ్ధిదారులులు పింఛన్లు తీసుకుంటున్నారు. సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలో 1,483 మంది వృద్ధాప్య, 1,343 వితంతువులు, 534 వికలాంగులు, ఒకరు కల్లుగీత కార్మికుడు, ఒకరు చేనేత కార్మికుడు, 133 మంది ఒంటరి మహిళలు మొత్తం 3,496 మంది లబ్ధిదారులున్నారు. నాలుగు డివిజన్‌లలో 13,936 మంది పింఛన్‌లు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

### నాలుగేండ్లుగా మంజూరుకాని పింఛన్‌లు..

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్‌లకు చెందిన వారిలో ఎంతో మంది పింఛన్‌ల కోసం ఎదురు చూస్తున్నారు. 2022లో కొత్త పింఛన్‌లను ఇవ్వకుండా అప్పటి ప్రభుత్వం నిలిపినట్లు సమాచారం. కానీ కొత్త ప్రభుత్వం వచ్చి యేడాదిన్నర కావస్తున్నా కూడా అదే బాటలో నడుస్తుందనడంలో సందేహంలేదు. దీంతో దరఖాస్తు చేసుకున్న బాధితులు ప్రభుత్వంపై ఆగ్రహంతో ఊగిపోతున్నారు. ఇప్పటి వరకు కొత్త పింఛన్‌ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు... 304 మంది వృద్ధులు 1,041 మంది వితంతువులు, 351 మంది వికలాంగులు, 88 మంది ఒంటరి మహిళలు ఉన్నారు. అయితే వీరి దరఖాస్తులన్నింటినీ సంబంధిత సిబ్బంది ఇంటింటికీ తిరిగి విచారణ చేశారని, అయితే ప్రభుత్వం కొత్త వారికి పింఛన్‌లను ఇచ్చేందుకు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేద్దామంటే సైట్ ఓపెన్ కాకుండా ఉన్నతాధికారులు చేయడంతో దరఖాస్తుదారుల ఆశలు ఆవిరవుతున్నాయి. అదేవిధంగా మరో 500కు పైగా మంది పింఛన్‌ల కోసం దరఖాస్తు చేసుకోగా విచారణ క్రమంలో ఉన్నట్లు సమాచారం.

### సైట్ ఓపోన్ కావడం లేదు



కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో ఎంతోమంది కొత్త పింఛన్‌ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికీ దరఖాస్తులను స్వీకరిస్తున్నాం. అయితే అధికారిక సైట్ ఓపెన్ కాకపోవడంతో పింఛన్‌లను ఇచ్చేందుకు జాప్యం జరుగుతుంది. ప్రభుత్వం సైట్‌ను ఓపెన్ చేయగానే అర్హులందరికీ పింఛన్‌లు వచ్చేలా చూస్తాం.

- నర్సింహ, కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్

## 24 నుంచి టీడీసీఏ అండర్-17 క్రికెట్ టోర్నీ



ట్రోఫీని ఆవిష్కరిస్తున్న డీజీపీ జితేందర్

**హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి):** ఈనెల 24వ తేదీ నుంచి తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీడీసీఏ) అండర్-17 వన్డే టోర్నమెంట్‌ను నిర్వహిస్తోంది. అమెరికా యూత్ క్రికెట్ జట్టుతో టీడీసీఏ రూరల్ వారియర్స్ రైజర్స్, పాంథర్స్ టీమ్‌లు తలపడనున్నాయి. టోర్నీమెంట్‌లో పాల్గొంటున్న జట్ల జెర్సీలను తెలంగాణ డీజీపీ జితేందర్ తన కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీసీఏ అధ్యక్షుడు అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, అమెరికా యూత్ క్రికెట్ అకాడమీ అధ్యక్షుడు అరుణ్, ఎస్‌జీఎఫ్ చైర్మన్, రామిరెడ్డి, టీడీసీఏ సభ్యులు ఉస్మాన్ అలీ, సయ్యద్ నవాజ్ షా, సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.



లండన్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మహిళలు

## గర్భాశయ క్యాన్సర్‌పై మహిళలకు అవగాహన

**హైదరాబాద్ సిటీ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి):** లండన్‌లో ప్రవాస భారతీయులు స్థాపించిన బెర్క్‌షైర్ భారత్ కమ్యూనిటీ (బీబీసీ) చారిటబుల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిళల గర్భాశయ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం లండన్‌లోని స్లవ్‌లో నిర్వహించారు. ఆడవారిలో వచ్చే సెర్వికల్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించామని ఆర్గనైజేషన్ కార్యనిర్వాహక సభ్యురాలు అనిత అవుల తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ ఇప్పటికీ ప్రపంచ ఆరోగ్య సమస్యగా ఉంది, కానీ టీకాలు వేయడం, స్క్రీనింగ్, ముందస్తు చికిత్సతో దాన్ని చాలావరకు నివారించవచ్చన్నారు. ప్రభుత్వాలు, ఆరోగ్యసంరక్షణ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు క్యాన్సర్ నివారణకు కలిసి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు లీలా అంజిరెడ్డి, సుచిత్ర, మహిళలు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీఐ గడ్డం మల్లేష్

## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జీడిమెట్ల, మార్చి 20 (ఆంధ్రజ్యోతి):** సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ అన్నారు. ది ఆదర్శ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక నేరగాళ్లు చేసే విధానం మనం తీసుకోవల్సిన జాగ్రత్తలపై సైబర్ ఆర్థిక నేరగాళ్ల మోసాల తీరు అనే పుస్తకాన్ని గురువారం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ ఆవరణల సీఐ గడ్డం మల్లేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ బ్యాంక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్‌వీ.రమణ, షాపూర్‌నగర్ బ్రాంచ్‌మేనేజర్ యాదగిరి, బోయినపల్లి బ్రాంచి మేనేజర్ వెంకటేశం, ఎస్‌ఐలు నాయిడు, ప్రేమ్‌సాగర్ పాల్గొన్నారు.



సైబర్ ఆర్థిక నేరాలపై, మోసాల తీరుతో పాటు 20 రకాల సైబర్ ఆర్థికనేరాలను చేసే విధానం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆదర్శ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ తయారు చేసిన పుస్తకాన్ని పేట్‌బషీరాబాద్ సీఐ విజయవర్ధన్ గురువారం పోలీస్ స్టేషన్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, ఎస్సై మహేశ్వర్‌రెడ్డితో పాటు మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-పేట్ బషీరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి)

## అందుబాటులోకి క్రీడాప్రాంగణం



క్రీడాప్రాంగణాన్ని శుభ్రం చేస్తున్న దృశ్యం

**పేట్‌బషీరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి):** కాదేది అద్దెకు అనర్హం... ఆటలకు అద్దె మైదానాలే దిక్కు.. అభివృద్ధికి నోచుకోని క్రీడాప్రాంగణాలు అనే శీర్శికన ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి కొంపల్లి మున్సిపల్ అధికారులు స్పందించారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో ఉన్న క్రీడాప్రాంగణాన్ని జేసీబీతో మొత్తం క్లీన్ చేయించారు. ఈ ప్రాంగణంలో యువకులు ఆడుకునే విధంగాతీర్చిదిద్దారు. యువకులు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలియజేశారు.



రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## సీఎం రేంవత్ రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

**పేట్ బషీరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి):** బీసీలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్‌లను కల్పించినందుకు కొంపల్లి మున్సిపల్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి గురువారం కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని, పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కొంపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు బి.ప్రశాంత్‌గౌడ్, మాజీ సర్పంచ్ జెమ్మి దేవేందర్, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు కందాడి సుదర్శన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోపాల్‌రెడ్డి, ఆదిరెడ్డి మోహన్‌రెడ్డి, జయభేరి గోపాల్‌రెడ్డి, షేక్ ఇబ్రహీం, అంజిముదిరాజ్, రాముగౌడ్, కృష్ణ అశోక్‌రెడ్డి, నవీన్, వెంకట్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, లక్ష్మీపతిరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## సర్కిల్‌లో జోనల్ ఎస్‌ఈ ఆకస్మిక తనిఖీ

**కుత్బుల్లాపూర్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి):** గాజులరామారం సర్కిల్ కార్యాలయాన్ని కూకట్‌పల్లి జోనల్ ఎస్‌ఈ చిన్నారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొంతకాలంగా సర్కిల్ ఇంజినీరింగ్ అధికారులు నమోదు చేస్తున్న రిజిష్టర్లు, ఎంబీ బుక్కులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశానుసారం తనిఖీలు చేశామని, రికార్డుల్లో ఎలాంటి అవకతవకలు జరుగలేదని స్పష్టం చేశారు.

## ఇంటి పన్నులు తగ్గించాలి

**నిజాంపేట, మార్చి 20 (ఆంధ్రజ్యోతి):** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ ప్రజలు అదనపు ఇంటి పన్ను వచ్చిందని మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డితో కలిసి మున్సిపల్ కమిషనర్ యాకుబ్ అలీని కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం స్పందించిన కమిషనర్ ఇంటి పన్ను సమస్యపై ఇదివరకే కలెక్టర్‌తో చర్చించామని, వచ్చే నెల ఏప్రిల్‌లో ఈ సమస్యను పరిష్కరిస్తామని వారికి హామీనిచ్చారు. కార్యక్రమంలో నిజాంపేట కాంగ్రెస్ అధ్యక్షులు కొలను రాజశేఖర్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్ వార్షిక ఏకత్వ దినోత్సవం





వార్షిక వేడుకలో విజయ్ దేవరకొండ, మల్లారెడ్డి



అమ్మవారి వేషధారణలో ప్రీతిరెడ్డి భరతనాట్యం

**షాపూర్‌నగర్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి):** మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ వార్షిక ఏకత్వ దినోత్సవం-2025ను బుధవారం రాత్రి సూరారంలోని మల్లారెడ్డి క్రికెట్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ప్రముఖ సినీహీరోలు విజయ్ దేవరకొండ, నితిన్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకను మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు. యూనివర్సిటీ వ్యవస్థాపకులు, చామకూర మల్లారెడ్డి, యూనివర్సిటీ చైర్మన్ భద్రారెడ్డి, వైస్‌చైర్మన్ ప్రీతిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ మాట్లాడుతూ మల్లారెడ్డి ఎప్పుడు చెబుతుంటారు పాలు, పూలు అమ్మి ఈస్థాయికి వచ్చానని, దేశం గర్వించదగిన మూడు విశ్వవిద్యాలయాలు ఉన్నాయని, కానీ అందులో అంతకన్నా ఆయనకు విద్యార్థుల ప్రేమ ఎంతో విశేషమైనదని అన్నారు. మనకు నచ్చిన పనిని చేస్తే మనం నిజంగా సంతోషంగా ఉంటామని, అందుకే సినిమాల షూటింగ్ సమయంలో సంతోషంగా ఉంటాను, సినిమా బ్లాక్ బస్టర్ అయితే ఇంకా ఆనందంగా ఉంటాను అన్నారు. ఎప్పుడూ స్టూడెంట్స్‌తో ఉంటే చాలా ఉత్సాహంగా ఉంటాను. ఈ వేడుకలో ప్రీతిరెడ్డి అద్భుత నృత్యం చేసి అందరినీ ఆకర్షించింది.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై వ్యాపారులకు అవగాహన



సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై అవగాహన కల్పిస్తున్న కమిషనర్ వెంకటేశ్వర నాయక్

**దుండిగల్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి):** దుండిగల్ మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్‌లో భాగంగా కిరాణాషాపులు, హోటళ్లు, రెస్టారెంట్ల యజమానులకు గురువారం ప్లాస్టిక్ నిషేదంపై అవగాహన కల్పించారు. 120 మైక్రాన్స్ కంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్‌ను ఉపయోగించవద్దని, ఎవరైనా వాడితే ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడే మాంసం దుకాణాలు, ఇతర దుకాణాలు, విక్రయదారులకు రూ.26,500 జరిమానా విధించారు. అందరూ ప్లాస్టిక్‌కు బదులుగా జ్యూట్ బ్యాగ్‌లు, చేతికర్ర సంచులు వాడాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ బి.లక్ష్మయ్య, శానిటరీ ఇన్స్‌పెక్టర్ అంజయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ సాత్విక్, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ● ఇఫ్తార్ విందులో కేటీఆర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్‌నగర్ ఎంజే గార్డెన్స్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంబీపూర్‌రాజు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, శంబీపూర్ కృష్ణ, కార్పొరేటర్‌లు, ప్రజాప్రతినిధులు, మైనార్టీలు

- షాపూర్‌నగర్ (ఆంధ్రజ్యోతి)

## పాతకక్ష్యల నేపథ్యంలో వ్యక్తిపై కత్తితో దాడి



గాయపడిన సాయిలు

**పేట్ బషీరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి):** పాతకక్ష్యల నేపథ్యంలో ఓ వ్యక్తిపై కత్తితో దాడి చేసి గాయపర్చిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. సీఐ విజయవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకకు చెందిన బత్తుల సాయిలు(30) బతుకు దెరువు కోసం నగరశివారులోని కుత్బుల్లాపూర్ సర్కిల్ బాపూనగర్‌కు వలసొచ్చాడు. స్థానికంగా రాజు అనే వ్యక్తి వద్ద డెకరేషన్, సన్నాయి మేలం పనులు చేస్తూ ఉపాధి పొందుతున్నాడు. ఇతనితో పాటే బంధువైన బత్తుల మహేష్ కూడా పనిచేస్తాడు. అయితే వీరిద్దరి మధ్య ఈయేడాది సంక్రాంతి పండుగ రోజున ఘర్షణ జరిగింది. ఇదిలా ఉండగా గురువారం సాయంత్రం రాజుకు చెందిన ఆవులను మహేష్ ఇంటి సమీపంలోని ఖాళీ స్థలంలో సాయిలు కట్టేశాడు. దీంతో మహేష్ సంక్రాంతి రోజు జరిగిన గొడవను దృష్టిలోపెట్టుకుని సాయిలును భూతులు తిట్టడం ప్రారంభించగా ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. కోపోద్రిక్తుడైన మహేష్ అక్కడే ఉన్న కత్తితో సాయిలుపై దాడికి దిగాడు. పొత్తి కడుపు ఎడమవైపు, ఎడమ చేయి పైభాగంలో, మెడ వద్ద పొడిచాడు. గమనించిన స్థానికులు అరవడంతో మహేష్ అక్కడి నుంచి పారిపోయాడు. వెంటనే స్థానికులంతా కలిసి సాయిలును ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ముగిసిన 'సింటిలేషన్జ్'

**నిజాంపేట, మార్చి 20 (ఆంధ్రజ్యోతి):** ప్రగతినగర్ వీఎన్‌ఆర్ విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో గురువారం సింటిలేషన్జ్ - 25 సాంస్కృతికోత్సవం ముగిసింది. రెండు రోజులుగా సాగుతున్న ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆటపాటలతో పాటు సంప్రదాయ నృత్యాలతో ఆహూతులను అలరించారు. సిల్టిలేషన్జ్‌లో భాగంగా చలన చిత్ర నేపథ్య గాయకుడు కార్తీక్ తన గాత్రంతో వేలాదిమందిని ఉర్రూతలూగించారు. మ్యాడ్ స్క్వేర్ చిత్రబృందం పాల్గొని విద్యార్థులతో సందడి చేశారు. కార్యక్రమంలో కళాశాల నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### 'జైభీమ్' రాష్ట్ర అధ్యక్షుడిగా అశోక్



**షాపూర్‌నగర్, మార్చి 20(ఆంధ్రజ్యోతి):** జైభీమ్ మహాసేన మానవ హక్కుల పరిరక్షణ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా గట్టు అశోక్‌ను ఆ సంఘం సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అశోక్ ప్రజల కోసం చేస్తున్న సేవలకుగాను అశోక్‌ను ఎన్నుకున్నారు.

### భవనంపై నుంచి దూకి గృహిణి ఆత్మహత్య



**పేట్ బషీరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి):** అనారోగ్య సమస్యలతో బాధపడుతూ భవనంపై నుంచి దూకి ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ విజయవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రావులపాలెంకు చెందిన శ్రీనివాస్, శాంతకుమారి(40) దంపతులు ఉపాధి కోసం ఐదు సంవత్సరాల క్రితం కుత్బుల్లాపూర్ సర్కిల్ జీడిమెట్ల గ్రామంలోని ఆర్ఫబర్గ్ అపార్ట్‌మెంట్‌కు వలసొచ్చారు. శ్రీనివాస్ అక్కడే సెక్యూరిటీగార్డుగా, శాంతకుమారి ఇళ్లలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. అయితే శాంతకుమారి కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. దీంతో ఆమె గురువారం సాయంత్రం మనోవేదనకు గురై అదే అపార్ట్‌మెంట్‌లోని ఐదంతస్తుల భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.



డివైడర్ మధ్యలో ప్రమాదకరంగా మళ్లుతున్న వాహనదారుడు

## మరీ ఇంత నిర్లక్ష్యమా...?

### డివైడర్ మధ్యలోంచి వెళ్తున్న వాహనదారులు

**కుత్బుల్లాపూర్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి):** జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం లేదనడానికి ఇదో ఉదాహరణగా చెప్పుకోవచ్చు. షాపూర్‌నగర్ ఉషోదయ టవర్స్ సమీపంలో వాహనదారులు నిర్లక్ష్యంగా వెళ్తున్నారు. రంగా థియేటర్ నుంచి వచ్చే వారు ఉషోదయ టవర్స్ సిగ్నల్ వద్ద యూటర్న్ తీసుకోవాల్సి ఉంది. అయితే అక్కడి వరకు వెళ్లకుండా డివైడర్ మధ్యలో ఖాళీగా ఉండడంతో ఓ ద్విచక్రవాహనదారుడు అందులో నుంచి యూటర్న్ చేసుకున్నాడు. ప్రమాదకర ప్రయాణమని తెలిసినా.. వాహనదారులు ఇలా అడ్డదారుల్లో వెళ్లడం వల్ల వారితో పాటు ఇతరులకు సైతం ప్రమాదమని పలువురు కోరుతున్నారు. ఇలాంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు.



బాపూనగర్ రోడ్ నెంబర్ 1లో తిరుగుతున్న కుక్కలు

## కాలనీల్లో కుక్కల బెడద

**కుత్బుల్లాపూర్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి):** కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని బాపూనగర్, బాల్‌రెడ్డినగర్, సంజీవయ్యనగర్ పరిసర ప్రాంతాల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. రోడ్లపై గుంపులుగా తిరుగుతూ అటుగా వెళ్లే పాదచారులు, ద్విచక్రవాహనదారులపైకి వెళ్తున్నాయి. కుక్కల భయంతో బైక్‌లపై వెళ్లే వారు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు తెలుపుతున్నారు. ప్రధానంగా ఉదయం, సాయంత్రం విద్యార్థులు పాఠశాలలకు భయంతో వెళ్లివస్తున్నారని, కుక్కలను తరలించాలని కాలనీలవాసులు కోరుతున్నారు.





చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సూరారం సీఐ భరత్‌కుమార్

## అరోరా ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**జీడిమెట్ల, మార్చి 20 (ఆంధ్రజ్యోతి):** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చటానికి పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం అభినందనీయమని సూరారం సీఐ భరత్‌కుమార్ అన్నారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఆరోరా పరిశ్రమ యాజమాన్యం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యాక్రమంలో కంపెనీ డైరెక్టర్ రవిశంకర్, సిబ్బంది పాల్గొన్నారు.



● రంగారెడ్డినగర్ డివిజన్ ఆదర్శనగర్‌లో అలవి ఆసుపత్రి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కార్పొరేటర్ బి.విజయ్‌శేఖర్‌గౌడ్ ప్రారంభించి ప్రసంగించారు. ప్రజల దాహార్తిని తీర్చడం ఎంతో పుణ్యఫలం అని చలివేంద్రాలు ఏర్పాటుచేసేందుకు దాతలు ముందుకురావాలని సూచించారు. - పేట్‌బషీరాబాద్, ఆంధ్రజ్యోతి



లండన్‌లోని స్లవ్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మహిళలు

## గర్భాశయ క్యాన్సర్‌పై మహిళలకు అవగాహన

హైదరాబాద్ సిటీ,మార్చి 20 (ఆంధ్రజ్యోతి): లండన్‌లో ప్రవాస భారతీయులు స్థాపించిన బెర్క్‌షైర్ భారత్ కమ్యూనిటీ (బీబీసీ) చారిటబుల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిళల గర్భాశయ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం లండన్‌లోని స్లవ్‌లో నిర్వహించారు. ఆడవారిలో వచ్చే సెర్వికల్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించామని ఆర్గనైజేషన్ కార్యనిర్వాహక సభ్యురాలు అనిత అవుల తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ ఇప్పటికీ ప్రపంచ ఆరోగ్య సమస్యగా ఉంది. కానీ టీకాలు వేయడం, స్క్రీనింగ్, ముందస్తు చికిత్సతో చాలావరకు నివారించవచ్చన్నారు. ప్రభుత్వాలు, ఆరోగ్య సంరక్షణ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు క్యాన్సర్ నివారణకు కలిసి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు లీలా అంజిరెడ్డి, సుచిత్ర నోములతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.




ట్రోఫీని ఆవిష్కరిస్తున్న డీజీపీ జితేందర్

## 24 నుంచి టీడీసీఏ అండర్-17 క్రికెట్ టోర్నీ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఈనెల 24వ తేదీ నుంచి తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీడీసీఏ) అండర్-17 వన్డే టోర్నమెంట్‌ను నిర్వహిస్తోంది. అమెరికా యూత్ క్రికెట్ జట్టుతో టీడీసీఏ రూరల్ వారియర్స్, రైజర్స్, పాంథర్స్ టీమ్‌లు తలపడనున్నాయి. టోర్నీమెంట్‌లో పాల్గొంటున్న జట్ల జెర్సీలను తెలంగాణ డీజీపీ జితేందర్ తన కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. గ్రామీణ తెలంగాణ క్రికెటర్ల అభ్యున్నతి కోసం టీడీసీఏ చేస్తున్న కృషిని జితేందర్ అభినందించారు. కార్యక్రమంలో టీడీసీఏ అధ్యక్షుడు అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, అమెరికా యూత్ క్రికెట్ అకాడమీ అధ్యక్షుడు అరుణ్, ఎస్‌జీఎఫ్ ఛైర్మన్, రామిరెడ్డి, టీడీసీఏ సభ్యులు ఉస్మాన్ అలీ, సయ్యద్ నవాజ్ షా, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ డివిజన్‌లో చెరువులకు మహర్దశ



గుర్నాథం చెరువు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీకాంత్

మియాపూర్, మార్చి20 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ గుర్నాథం చెరువు సుందరీకరణ పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ గురువారం పరిశీలించారు. చెరువు సుందరీకరణలో భాగంగా కట్టబలోపేతం, వాకింగ్ ట్రాక్, మురుగు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డివిజన్ పరిధిలోని పటేల్‌చెరువు, పెద్దకుడి చెరువు, రామసముద్రంకుంట, నాయనమ్మకుంట చెరువులను సీఎస్‌ఆర్ నిధులతో లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాణ్యత ప్రమాణాలతో పనులు జరుగుతున్నట్లు వివరించారు. త్వరలోనే డివిజన్ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం అందిస్తామన్నారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

## ఫంక్షన్‌హాల్ నిర్మాణ పనుల పరిశీలన

హైదర్‌నగర్, మార్చి20 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్‌నగర్‌లో రూ.2కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు గురువారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, పీజేఆర్‌నగర్ కాలనీలో నిర్మిస్తున్న మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్, చిల్డ్రన్స్ పార్కు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, ప్రహరీగోడ, ఫంక్షన్‌హాల్ బేస్మెంట్ నిర్మాణ పనులు పూర్తయ్యాయన్నారు. పీజేఆర్‌నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుందని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్‌ను అన్ని హంగులు, సౌకర్యాలతో నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్, షౌకత్‌అలీమున్నా, యాదగిరి, పోశెట్టిగౌడ్, శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.



చందానగర్ హుడాకాలనీలో పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు

## ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

చందానగర్, మార్చి20 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడుతాయని, వాటిని వినియోగించుకోవాలని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయి రామస్వామి యాదవ్ అన్నారు. హుడాకాలనీ ఫేస్-11 షిరిడీసాయిబాబా దేవాలయం సమీపంలో మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో గురువారం నిర్వహించారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పరీక్షలు చేయించుకున్నారు. ఎత్తు, బరువు, షుగర్, దంత, ఈసీజీ తదితర పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు ఆదిత్య, శ్రీజ మాట్లాడుతూ.. మారుతున్న జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పుల వలన ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

### గోపన్‌పల్లిలో...

రాయదుర్గం, మార్చి20 (ఆంధ్రజ్యోతి): సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో గోపన్‌పల్లి తండాలో గురువారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో వైద్యులు సుమారు 150 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, తగిన సలహాలు అందించారు. కార్యక్రమంలో సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ మంజుల, కౌన్సిలర్ శైలజ, పిపిటిసిటి కౌన్సిలర్ స్వరూప పాల్గొన్నారు.



శిబిరంలో పాల్గొన్న వారికి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

# వారాంతపు సంతలతో చింతలెన్నో..

- రోడ్లను ఆక్రమించి వ్యాపారం
- తీవ్ర ట్రాఫిక్‌జాంతో ఇబ్బందులు పడుతున్న వాహన దారులు, కాలనీవాసులు
- పట్టించుకోని జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు





జేపీఎన్‌నగర్, మియాపూర్ బీకేఎన్‌క్లేవ్ రహదారిలో వారాంతపు సంతలు

మియాపూర్, మార్చి20 (ఆంధ్రజ్యోతి): ప్రధాన, అంతర్గత రహదారుల్లో వారం వారం ఏర్పాటు చేస్తున్న సంతలతో వాహన దారులు, బాటసారులు నరకయాతన పడుతున్నారు. రహదారులపై ఏర్పాటు చేసే సంతల పట్ల జీహెచ్‌ఎంసీ యంత్రాంగం, ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్ పోలీసులు చొరవ తీసుకోక పోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన అంతర్గత రోడ్లను ఆక్రమించి ఏర్పాటు చేసిన సంతల మూలంగా కూరగాయలు, నిత్యావసర సరుకులు, తినుబండారాలు, అనేక రకాల గృహోపకరణాల వస్తువులను కొనుగోలు చేయడానికి వచ్చిన వారి వాహనాలు రోడ్డుపై అడ్డదిడ్డంగా పార్కు చేయడంతో రోడ్లన్నీ ఆక్రమణలకు గురవుతున్నాయి. దీంతో అనేక కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలకు, బస్తీలకు వెళ్లాల్సిన రోడ్లపై సంతలు అడ్డంగా ఉండటంతో సంత జరిగిన ప్రతీసారి ఆ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య ఏర్పడటం ఒక ఎత్తయితే, 30 నిమిషాల నుంచి గంటల సమయం వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోతున్నాయి. ట్రాఫిక్, లా అండర్ ఆర్డర్ పోలీసులు దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంలేదు.

### ట్రాఫిక్ సమస్యకు కారణాలు

సంత జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ సిబ్బంది కానీ, లా అండ్ ఆర్డర్ పోలీసులు కానీ ట్రాఫిక్‌ను క్లియర్ చేయకపోవడంతో వ్యాపారులు తమ కూరగాయలు, వస్తువులను రోడ్లపైనే పెట్టి అమ్మకాలు జరుపుతున్నారు. కొనుగోలు దారులు తమ వాహనాలను రోడ్ల మధ్యే అక్రమ పార్కింగ్ చేయడంతో రాకపోకలు సాగించే వాహనాలు ట్రాఫిక్ ముందుకు సాగడానికి అడ్డంకిగా మారుతున్నాయి. దీంతో ఎవరికి వారు అడ్డదిడ్డంగా వెళ్లడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది.

### ఈ రహదారుల్లో ట్రాఫిక్ సమస్య

మియాపూర్‌లోని జేపీఎన్‌నగర్ నుండి మక్తామహబూబ్‌పేట ప్రధాన రహదారి, దీప్తిశ్రీనగర్ పార్కు రోడ్డు నుండి పీజేఆర్‌ఎన్‌క్లేవ్ వరకు, మక్తాచెరువు నుంచి టీకే రహదారి, మంజీర రోడ్డు నుంచి హుడా కాలనీ వరకు, అంతేకాకుండా కొండాపూర్ ప్రధాన రహదారులు, లింగంపల్లి మార్కెట్‌రోడ్, మియాపూర్‌సంత జాతీయ రహదారి, హెచ్‌ఎంటీ స్వర్ణపురి వెదరి ఎస్టేట్ రోడ్, చందానగర్ పరిధిలోని పలు అంతర్గత రహదారులు, మార్తాండ్‌నగర్ ప్రధాన రహదారి, గచ్చిబౌలి, మాదాపూర్, రాయదుర్గం, ఖాజాగూడ, గౌలిదొడ్డి, గోపీనగర్, గోపన్‌పల్లి అంతర్గత రహదారుల్లో ఏర్పాటు చేసే సంతలు, కృషినగర్ అంతర్గత రహదారిలో వారంలో ఏదో ఒక రోజు ఏర్పాటు చేసే సంతలతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది.

### స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం



జీహెచ్‌ఎంసీ యంత్రాంగంతో పాటు తాము కూడా సంతలలో అక్రమ పార్కింగ్‌లు చేయకుండా చర్యలు తీసుకుంటున్నాం. సంత ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం. సంతల వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్న ప్రాంతాలను గుర్తించి రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటాం.

- ప్రశాంత్, మియాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

### అధికారులు చర్యలు తీసుకోవాలి

సంతలు ఏర్పాటు చేసే ప్రాంతాల్లో నిబంధనలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. సంతలు ఏర్పాటు చేస్తున్న ప్రధాన అంతర్గత రహదారుల్లో కొనుగోలు దారుల కోసం ప్రత్యేకంగా వాహనాలకు పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలి. రోడ్డు మధ్యలో అమ్మకాలు జరుపకుండా, ట్రాఫిక్ సమస్యకు అడ్డుగా ఉన్న తోపుడు బండ్లు పెట్టకుండా చర్యలు తీసుకోవాలి.

- సురేందర్, మియాపూర్




ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

## గోకుల్‌ప్లాట్స్‌కు ఆర్టీసీ బస్సు సర్వీస్ ప్రారంభం

మియాపూర్, మార్చి20 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ డివిజన్ గోకుల్‌ప్లాట్స్‌కు నూతనంగా ఆర్టీసీ బస్సు సర్వీస్‌లను గురువారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చాలాకాలంగా గోకుల్‌ప్లాట్స్ కాలనీ వాసులు కోరుతున్న విధంగా ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కాలనీ వాసుల చిరకాల కోరిక నెరవేరిందని తెలిపారు. గోకుల్‌ప్లాట్స్ పరిసర కాలనీ వాసులు, పరిసర ప్రాంత వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలని ఆయన సూచించారు. గోకుల్‌ప్లాట్స్ నుండి సికింద్రాబాద్ వరకు ఒక బస్సు, మెహిదీపట్నం నుండి మరో సర్వీస్ నడుస్తాయని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## కారు డ్రైవర్ నిర్లక్ష్యానికి చిన్నారి బలి

- బయటకు వచ్చిన ప్రమాద వీడియో
- ఆలస్యంగా వెలుగులోకి



అద్‌రితి (ఫైల్)

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): డ్రైవర్ల నిర్లక్ష్యం రెండున్నర సంవత్సరాల చిన్నారిని బలిగొంది. గేటెడ్ కమ్యూనిటీలోని ఇంటర్నల్ రోడ్డుపై ఆడుకుంటున్న చిన్నారిపై కారు ఎక్కడంతో తీవ్రంగా గాయపడ్డ పాపను ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ అదే రోజు మృతి చెందింది. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు రోజుల క్రితం జరిగిన ఈ విషాద ఘటన టెక్నాలజీ పుణ్యమా అని గురువారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ గేటెడ్ కమ్యూనిటీలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు శ్రీరామ్, అలేఖ్య నివాసం ఉంటున్నారు. వీరికి అద్‌రితి (30 నెలలు) సంతానం. గేటెడ్ కమ్యూనిటీల్లోని ఇంటర్నల్ రోడ్లపై పిల్లలు సైకిల్ తొక్కడంతో పాటు ఇతర ఆటలు ఆడుకోవడం సర్వ సాధారణం. ఈనెల 16న సాయంత్రం 6.30 గంటల సమయంలో వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ గేటెడ్ కమ్యూనిటీలోని ఇంటర్నల్ రోడ్డులో చిన్నారి అద్‌రితి ఆడుకుంటోంది. అక్కడే నివాసం ఉంటున్న వెంకటేశ్వరరావు అనే వ్యక్తి కారును నిర్లక్ష్యంగా నడిపి ఆడుకుంటున్న చిన్నారిపై ఎక్కించాడు. తీవ్రంగా గాయపడ్డ అద్‌రితిని స్థానికులు అదే కారులో కూకట్‌పల్లి మెయిన్ రోడ్డులోని అంకూర్ ఆసుపత్రికి తరలించారు. వేరే ఆసుపత్రికి తీసుకెళ్లమని అక్కడి వైద్యులు చెప్పడంతో కొండాపూర్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ అదో రోజు అర్ధరాత్రి తర్వాత చిన్నారి మృతి చెందింది. ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే, పాప చనిపోయిన విషయం మాత్రం ఎందుకో బయటకు పొక్కనీయ లేదు. అయితే, గేటెడ్ కమ్యూనిటీలోని సీసీ కెమెరాల్లో చిన్నారిపై కారు ఎక్కిన దృశ్యాలు రికార్డయ్యాయి. ఆ వీడియో గురువారం బయటకు రావడంతో విష యం బయటకు వచ్చింది. ఆ వీడియోను చూపి చిన్నారి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరు కాగా, స్థానికులను తీవ్రంగా కలిచివేసింది. కాగా, ప్రమాదానికి కారణమైన వ్యక్తిని జైలుకు పంపకుండా ఉండేందుకు పోలీసులు, రాజకీయ నాయకులు ప్రమాద విషయాన్ని బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## బస్తీ దవాఖానా రికార్డుల్లో తప్పులు



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి సుధాకర్

గచ్చిబౌలి, మార్చి20 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ పరిధిలోని బస్తీ దవాఖానాలు రికార్డులు రాయడంలో తప్పులు దొర్లుతున్నాయని, గతంలో జిల్లా అధికారులు శిక్షణ ఇచ్చిన విధంగా రికార్డు చేయాలని శేరిలింగంపల్లి జోన్ డీఎంఅండ్‌హెచ్‌ఓ అధికారి సుధాకర్ అన్నారు. ఆయన గురువారం శేరిలింగంపల్లి ఆరోగ్యకేంద్రం అధికారులతో కలిసి మాదాపూర్ అయ్యప్పసొసైటీ, అంజయ్యనగర్‌లో బస్తీ దవాఖానాలను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, రికార్డులు సరిగా రాయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్తీ దవాఖానాలో సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు. ఆస్పత్రుల్లో ఏ ఏ మందులున్నాయో రికార్డులో నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం తీసుకునే చర్యలకు సిబ్బంది బాధ్యులు కావాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ స్వామి, బస్తీదవాఖానా వైద్యులు ఉమామహేశ్వరరావు, హస్సేన్‌తో పాటు నర్సులు, పాల్గొన్నారు.

## పిచ్చుకలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే

ప్రపంచ పిచ్చుకల సంరక్షణ దినోత్సవ కార్యక్రమంలో బొటానికల్ గార్డెన్ డైరెక్టర్ రంజిత్‌నాయక్






పిచ్చుకల దినోత్సవంలో వాకర్స్, అటవీశాఖ సిబ్బంది, స్థానికులు

గచ్చిబౌలి,మార్చి 20 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పిచ్చుకల సంరక్షణ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో బొటానికల్ గార్డెన్ డైరెక్టర్ రంజిత్‌నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమం ప్రారంభించారు. వాకర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా రంజిత్‌నాయక్ మాట్లాడుతూ, అంతరించిపోతున్న పిచ్చుకలను కాపాడుకోవాల్సిన అవసరం మానవాళిపై ఉందన్నారు. పిచ్చుకలకు మానవాళితో సత్‌సంబంధాలు ఉన్నాయని, రోజురోజుకు పర్యావరణ కాలుష్యంతో పిచ్చుకలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వేసవిలో పిచ్చుకలకు నీళ్లు దొరకక మృత్యువాత పడుతున్నాయని అన్నారు. అనంతరం పిల్లలు, మహిళలు పిచ్చుక గూళ్లు, తొట్టెలు ఏర్పాటు చేసి వాటిలో నీరు పోశారు. కార్యక్రమంలో అటవీశాఖ, బొటానికల్ సిబ్బంది, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భరత్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయాలపై దాడులు

వేర్వేరు ప్రాంతాల్లో గంజాయి, బెల్లం స్వాధీనం



శేరిలింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద స్వాధీనం చేసుకున్న గంజాయితోపాటు నిందితుడు

హైదరాబాద్ సిటీ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): నగరంలో పలు ప్రాంతాల్లో వరుస దాడులు నిర్వహించిన ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది 21 కిలోల గంజాయి, నాటుసారా తయారీకి వినియోగించే బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా 5 కేసులు నమోదు చేసి 9మందిని అరెస్ట్ చేశారు.

- జార్ఖండ్‌కు చెందిన ఇస్రీల్ అన్సారీ ఒడిశా నుంచి 11.6 కిలోల గంజాయిని కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో నగరానికి తరలించాడు. నగరంలో గంజాయిని డెలివరీ చేసేందుకు శేరిలింగంపల్లి రైల్వేస్టేషన్ వద్ద ఎదురు చూస్తున్న అతడిని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
- కంచన్‌బాగ్ ప్రాంతంలో గంజాయి విక్రయాలు చేస్తున్న మహ్మద్ అబ్దుల్ ఖాదర్, జమీర్ ఖాన్, షాహేద్, యాసిన్, ఫాజిల్‌లను ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 2.2 కిలోల గంజాయి, నాలుగు మొబైల్ ఫోన్లు, బైకును స్వాధీనం చేసుకున్నారు.
- మధ్యప్రదేశ్ నుంచి బస్సులో గంజాయి తీసుకువచ్చి ఎంజీబీఎస్ బస్టాండ్ వద్ద డెలివరీ చేయడానికి సిద్ధంగా ఉన్న వివేక్ దాహెరియాను ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి నుంచి 5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.
- బాలానగర్ ప్రాంతంలో గంజాయి విక్రయాలు చేస్తున్న మహారాష్ట్రకు చెందిన మణికంఠను అరెస్ట్ చేసిన ఎక్సైజ్ పోలీసులు అతడి నుంచి 2.20 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.
- ఆటోలో నగరం నుంచి నల్లబెల్లాన్ని తరలిస్తున్నట్టుగా సమాచారం అందుకున్న ఎక్సైజ్ సిబ్బంది పెద్ద అంబర్‌పేట వద్ద తనిఖీ చేసి పట్టుకున్నారు. ఆటోతోపాటు 360 కిలోల నల్లబెల్లం, 50 కిలోల పటికను స్వాధీనం చేసుకుని విజయ్‌ను అరెస్ట్ చేశారు.

## సీఎం, మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం

గచ్చిబౌలి, మార్చి20 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిందని, అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని ఆర్థికమంత్రి బట్టివిక్రమార్క సీఎం రేవంత్‌రెడ్డి సలహాలు సూచనల మేరకు బడ్జెట్ రూపొందించడం జరిగిందని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. నల్లగండ్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం శేరిలింగంపల్లి కార్యకర్తలు, ముఖ్యనాయకుల సమక్షంలో సీఎం, మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

## పార్కులను అభివృద్ధి చేయాలి: జనసేన



నార్నీ ఎస్టేట్ పార్కును పరిశీలిస్తున్న నాయకులు

మియాపూర్, మార్చి20 (ఆంధ్రజ్యోతి): ఆహ్లాదాన్ని పంచే పార్కులను అభివృద్ధి చేయాలని జనసేన నాయకులు అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ నార్నీ ఎస్టేట్ పార్కును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్కులో చెత్తచెదారం నిండిపోయిందని, నీరులేక మొక్కలు ఎండిపోతున్నాయని తెలిపారు. పార్కులో పబ్లిక్ మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నాయని, ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు ఉసిరి శ్రీనివాసరావు, నిరంజన్‌కుమార్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.